విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

గురువారం 17 జూలై 2025 8 పేజీలు

సంక్షోభం నుంచి

సంక్షేమం దిశగా బాటలు

- ఏడాది సుపరిపాలనపై ప్రజలు హర్షాతిరేకాలు
- ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకం
- ఆగస్టులో మహిళలకు..ఉచిత బస్సు
- రూ.8700 కోట్లతో 68 లక్షల మందికి తల్లికి వందనం అమలు రికార్డు
- మంత్రులు, ప్రభుత్వ విప్ అచ్చెన్నాయుడు, రవికుమార్, ఆంజనేయులు

విశాలాంధ్ర - సంతమాగులూరు : గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యవస్థలు నాశనం చేశారు. అప్పులు కుప్పలు తెప్పలుగా తేవడంతో రాష్ట్ర పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది సుపరిపాలనలో దార్శనికుడు సీఎం చంద్రబాబు నాయకత్వంలో సంక్షోభం నుంచి అభివృద్ధి, సంక్షేమం దిశగా బాటలు వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బుధవారం సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రసంగించారు. ఈసందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... తాను 1983 నుంచి 43 ఏళ్లుగా టీడీపీలోనే అంచెలంచెలుగా ఎదుగుతూ, నేడు మంత్రిగా కొనసాగుతున్నట్లు చెప్పారు. పార్టీలో కష్టపడే వారికి పదవుల కోసం పాకులాడే పరిస్థితి లేదని, వాటంతట అవే మనల్ని వరిస్తాయని చెప్పారు. అదేవిధంగా అద్దంకిలో గొట్టిపాటి హనుమంతరావు, ఒంగోలులో దామచర్ల ఆంజనేయులుతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. వారి అడుగుజాడల్లో రాజకీయ నాయకుడిగా ఎదిగేందుకు తనలాంటి వారికి ఎంతో ఉపయోగపడినట్లు చెప్పారు. 2019-2024 మధ్య కాలంలో ఎన్నడూ లేని విధంగా ఆటుపోట్లు ఎదుర్కొన్నట్లు తెలిపారు. 30 ఏళ్లు తానే సీఎం అని చెప్పిన జగన్ కు ప్రజలు 11 సీట్లు కట్టబెట్టారు. అయినా ఆయనలో మార్పు ఏమాత్రం రాలేదని, రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. సొంత కార్యకర్త కారు ప్రమాదంలో చనిపోతే, అదికూడా రాజకీయంగా వాడుకోవాలని చూశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో 207 అన్నా క్యాంటీన్లు ద్వారా రూ.5లకే భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. చరిత్రలోనే తొలిసారిగా 8700 కోట్లతో 68 లక్షల మందికి ఒకేసారి తల్లికి వందనం మిగతా 4 లో ...

వైసీపీ అధినేతను కలిసిన 'బూచేపల్లి'

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డిని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ బుధవారం తాడేపల్లిలోని జగన్మోహన్‌రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హారికకు ఇటీవల టీడీపీ నాయకుల దాడిలో గాయపడిన విషయం విదితమే. ఈ సందర్భంగా ఆమెను కూడా కలిసి వారిని పరామర్శించారు. అనంతరం రాష్ట్రంలోని వైయస్ఆర్ సీపీకి చెందిన వివిధ జిల్లాల పరిషత్ చైర్‌పర్సన్‌లతో బూచేపల్లి వెంకాయమ్మ జగన్మోహన్‌రెడ్డిని కలిశారు. అనంతరం పార్టీ అధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి వైయస్ జగన్మోహన్‌రెడ్డితో జిల్లాకు చెందిన రాజకీయ అంశాలపై చర్చించారు. జిల్లాలో జగన్మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా పొదిలిలో జరిగిన ఘటనలో నమోదైన కేసులు అనంతరం మార్కాపురం తదితర మునిసిపాలిటీ, పంచాయితీల్లో వైసీపీకి చెందిన నాయకులు టీడీపీలోకి వెళ్లడం రాజకీయ అంశాలు చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే మార్కాపురం మునిసిపాలిటీలో వైసీపీ పార్టీ తరపున గెలిచిన కౌన్సిలర్లు టీడీపీకి చెందిన చైర్మన్ అభ్యర్థికి మద్దతు ఇచ్చిన విషయం విదితమే. దీనిలో భాగంగా వైసీపీకి చెందిన పలు కౌన్సిలర్లను ఆ పార్టీ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లాకు చెందిన పలు రాజకీయ అంశాలపై ఆ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తీసుకెళ్లినట్లు సమాచారం.

టెక్నాలజీ అందిపుచ్చుకోవాలి

కంప్యూటర్ పరికరాలను అందజేసిన ఎస్పీ దామోదర్

విశాలాంధ్ర - ఒంగోలు : పోలీస్ శాఖ ఆధునీకరణను లక్ష్యంగా తీసుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐసీజెఎస్ 2.0 (ఇంటర్ ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్) ప్రాజెక్టు కింద ప్రకాశం జిల్లా పోలీస్ స్టేషన్లకు ఆధునిక డిజిటల్ పరికరాలు అందించటం జరిగింది. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ అధికారులకు ఆల్-ఇన్-వన్ కంప్యూటర్లు, వెబ్ కెమెరాలు, ప్రింటర్లు అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ, "ప్రతి పోలీస్ స్టేషన్‌లో టెక్నాలజీ వినియోగం పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోదని, సీసీటీఎన్ఎస్ వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించేందుకు అవసరమైన ఆధునిక కంప్యూటర్లు, కెమెరాలు, ప్రింటర్లు అందించ బడ్డాయన్నారు. ఈ కొత్త ఆల్-ఇన్-వన్ కంప్యూటర్లు సీసీటీఎన్ఎస్‌కు అనుకూలంగా రూపొందించబడి, కేసు నమోదు నుండి దర్యాప్తు, విచారణ, న్యాయ ప్రక్రియ మరియు కేసు ఫైనల్ డిస్పోజల్ వరకు సాగే ప్రతి దశను డిజిటల్‌గా ప్రాసెస్ చేసేలా తయారు చేయబడ్డాయి. వీటిలో సీసీటీఎన్ఎస్ కు అవసరమైన అన్ని అప్లికేషన్లు ముందుగానే ఇన్‌స్టాల్ చేయబడి ఉంటాయి.

జిల్లాకు పంపిణీ చేసిన పరికరాలు: ఆల్-ఇన్-వన్ కంప్యూటర్లు - 176, వెబ్ కెమెరాలు - 44, ప్రింటర్లు - 48, పాత టెక్నాలజీకి బదులుగా ఈ నూతన కంప్యూటర్లు పోలీస్ శాఖ పనితీరును వేగవంతం చేస్తాయని అధికారులకు తెలిపారు. ఈ సిస్టం ద్వారా మిగతా 4 లో ...

ఇళ్ల స్థలాల కోసం ఉద్యమం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్
- 23న అద్దంకిలో జిల్లా మహాసభను జయప్రదం చేయండి
- సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - చీరాల టౌన్ : అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇచ్చేంత వరకు దశల వారీగా ఉద్యమాలు చేస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ తెలిపారు. చీరాల సీనియర్ సిటిజన్ కార్యాలయంలో చీరాల నియోజకవర్గ 6వ మహాసభ సైకం రాజశేఖర్, దోమా రాజారెడ్డి అధ్యక్షతన జరిగింది. సీపీఐ జెండాను పృథ్వీకోట సుబ్బారావు ఆవిష్కరించారు. అనంతరం జల్లి విల్సన్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన లబ్ధిదారులు ఇళ్ల స్థలాల కోసం అధికారులకు పలు దఫాలుగా అర్జీలు అందజేశారన్నారు. ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు మీనమేషాలు లెక్కపెడుతుందన్నారు. ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు సీపీఐ ప్రభుత్వపై ఉద్యమం చేస్తూనే ఉంటుందన్నారు. 100 ఏళ్లు చరిత్ర కలిగిన సీపీఐ పార్టీ ప్రతి పేద వాడి కోసం తోడుగా ఉంటుందని కులం మతం వర్గం పేదల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. దున్నే ప్రతి వాడికి సొంత భూమి ఉండాలన్నదే సిపిఐ పార్టీ సిద్ధాంతమని, మా దేశం మేమే పరిపాలన చేసుకుంటు ఏ పార్టీ అవసరం లేదు అని నిలదొక్కిన పార్టీ సిపిఐ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం కాలం గడిచిన ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవటం శోచనీయం అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీన అద్దంకి పట్టణంలో సీపీఐ బాపట్ల జిల్లా రెండవ మహాసభ జరుగుతుందని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిష్టాత్మకంగా మిగతా 4 లో ...

అన్న క్యాంటీన్‌కు ఎరిక్షన్ బాబు భూమి పూజ

2లో

ప్రజా సంక్షేమమే ధ్యేయం

జేపీ చెరువులో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

3లో

సుపరిపాలన తొలి అడుగు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు క్లస్టర్ 8 పరిధిలోని కటకానిపల్లె గ్రామం 222 బూతులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేయటం జరిగింది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందిస్తున్న టిడిపి ప్రభుత్వం సుమారు 16వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారని,రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అనేక పరిశ్రమలు కంపెనీ లను రాష్ట్రానికి తీసుకు వచ్చేందుకు కూటమి ప్రభుత్వంకృషి చేస్తుంది అని వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ 8 కో కన్వీనర్ మరియు ఒంగోలు పార్లమెంట్ టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య, నాయకులు రావెళ్ల సత్యనారాయణ, రావెళ్ల వేగినారాయణ, దూదేకుల నాసర్ వలి, వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, కాశీంవలి, చిన్న కాశయ్య, మౌలాలి, కాశీంఫీర, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె, నాగంపల్లిలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గార్లదిన్నె నాగంపల్లి గ్రామాలలో బుధవారం మండల వ్యవసాయ అధికారి కే.ప్రకాశరావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. రైతులు సాగు చేసిన పంటను ఈ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నమోదు చేయించుకోవాలన్నారు. రైతులు కౌలు రైతులందరు,బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందవచ్చునని, వారందరికీ అన్నదాత సుఖీభవ పథకానికి ఈకేవైసీ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. అన్ని గ్రామాల రైతు సేవ కేంద్రాలలో అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన రైతులు వివరాలు ఉంచామని గుర్తు చేశారు రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రవికాంత్ విక్రం తనుజ ,ప్రశాంత్ కుమార్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర -చీమకుర్తి: చీమకుర్తికి చెందిన మన్నం ప్రసాద్ రాజేశ్వరి బుధవారం ఒంగోలులో మంగమూరు రోడ్డు మర్రిచెట్టు దగ్గర సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయకుమార్‌ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన మద్దిపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం ప్రసాద్ రాజేశ్వరి, డైరెక్టర్లు కలిసి జులై నెల 27వ తేదీన సంతనూతలపాడు మార్కెట్ యార్డ్‌లో జరిగే ఏఎంసీ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారానికి తప్పనిసరిగా రావాలని ఆహ్వానించారు. వీరి వెంట నూతనంగా ఎంపిక కాబడిన డైరెక్టర్లు అందరూ ఉన్నారు.

అన్న క్యాంటీన్‌కు ఎరిక్షన్ బాబు భూమి పూజ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పట్టణంలోని రాజీవ్ గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ ను యర్రగొండపాలెం పట్టణంలో కూడా నిర్వహించబోతున్నారు. అన్నా క్యాంటీన్‌కు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు భూమి పూజ చేశారు. త్వరలోనే అన్నా క్యాంటీన్ అందుబాటులో వస్తుందని, పనుల నిమిత్తం పట్టణానికి వచ్చిన పేదలకు అన్నా క్యాంటీన్ ఒక వరమని తెలిపారు. పట్టణంలోని కొలుకుల రోడ్డు నుండి సాయిబాబా గుడి వెళ్లే రోడ్డు కు ఇరువైపులా సైడ్ కాలువల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. పట్టణంలోని రైతు సేవా కేంద్రంలో పాలుట్ల గ్రామానికి చెందిన దేశావత్ గణపతి నాయక్ బృందానికి రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందించిన వ్యవసాయ డ్రోన్ ను ఆయన ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. యర్రగొండపాలెం పట్టణంలోని ఎన్జీవో కాలనీలో 30వ బూత్ పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సుపరిపాలనలో భాగంగా ఏడాది పాలనలో ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, అధికారులు పాల్గొన్నారు.

తిమ్మారెడ్డిపల్లి, గోనెపల్లి గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని తిమ్మారెడ్డిపల్లి, గోనెపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి కె.రాజశ్రీ ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఖరీఫ్ 2025-26 సీజన్‌లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద రైతులు స్వతహాగా వారే పంట భీమాకి రైతు వాటా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. పంట బీమా ప్రీమియం చెల్లించేందుకు కంది, సజ్జ, మినుములు, నువ్వులు,ఎండు మిరప పంటలకి 31.07.2025 మరియు వరి పంటకి 15.08.2025 వరకు గడువు తేదీ అని తెలిపారు. పంటలు భీమా చేయదల్చిన వారు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలు, పంట ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్ మొదలైనవి తీసుకొని దగ్గర లోని మీ-సేవ సెంటర్, బ్యాంక్ లు మొదలైన చోట పంట భీమా కి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె.శిరీష, పి.కౌసర్, ప్రకృతి వ్యవసాయం ఐ.సి.ఆర్.పి.లు మరియు రైతులు పాల్గొన్నారు.

సింగిల్ విండో చైర్మన్ హరిబాబుకు శుభాకాంక్షలు తెలిపిన ఆకుపాటి

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండల వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా నియమితులైన ఉప్పలపాటి హరిబాబును ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేశ్ మిత్రబృందం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన కేక్ కటింగ్‌లో పాల్గొని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. వెంకటేశ్ మాట్లాడుతూ పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు, విత్తనాలు, ఎరువులు , సబ్సిడీ రుణ సదుపాయాలు కల్పించి రైతుల వ్యవసాయ అభివృద్ధికి కృషిచేసి మండల ప్రజల మన్ననలు పొందాలని, మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ హరిబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్షులు హరిబాబు, డైరెక్టర్ యలమందుల రెహముల్లా లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో 278 బూత్ ఇంచార్జ్ నీరుకట్టు రసూల్, వార్డ్ మెంబెర్ ఆవుల నారాయణ, ఆకుపాటి మిత్రబృందం పాల్గొన్నారు.

అమరావతి పొట్టి శ్రీరాములు స్మృతి వనం కోసం భూమి కేటాయింపు హర్షణీయం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం కోసం అమరావతిలో భూమిని కేటాయించడం పట్ల ప్రపంచ ఆర్యవైశ్యమహాసభ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ సెక్రెటరీ చీదేళ్ల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం శాకమూరు పార్కులో 6.8 ఎకరాల స్థలాన్ని కేటాయించడం అనేది చాలా అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు దూండీ రాకేష్ కు మంత్రి నారాయణ స్వయంగా భూమి కేటాయింపు పత్రాలను అందజేసిన విషయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ భూమిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహంతో పాటు స్మృతి వనం నిర్మాణానికి ట్రస్ట్ సన్నద్ధమవుతోంది. మార్చి 2026 నాటికి స్మృతి వనాన్ని పూర్తి చేయాలని మంత్రి నారాయణ సూచించారని తెలిపారు. పొట్టి శ్రీరాములు త్యాగాలను జ్ఞాపకం చేసేలా నిర్మించనున్న ఈ స్మారకం భవిష్యత్తులో ఒక పెద్ద పర్యాటక ప్రాంతంగా మారుతుందని అన్నారు. ఈ ప్రక్రియకు కృషిచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి టిజి భరత్, అలాగే మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు రాకేష్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రైతులు ఈ క్రాప్ నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-ముండ్లమూరు : పంట సాగు చేసిన రైతులు అందరూ తప్పనిసరిగా ఈ క్రాఫ్ నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఏ తిరుమల రావు అన్నారు. మండలంలోని పులిపాడు, పెద్ద ఉల్లగల్లు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము వేసిన ప్రతి పంటను ఈ క్రాఫ్ బుకింగ్ లో పంట నమోదు చేయించుకోవాలని కోరారు. అర్హులైన కౌ లు రైతులందరూ సంబంధిత విఆర్ఓ ను కలిసి కౌలు కార్డులు పొందాలన్నారు. కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందని, బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందవచ్చని అన్నారు. ప్రతి ఒక్క రైతు అన్నదాత సుఖీభవ పథకానికి ఈ కేవైసీ నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి రైతు రైతు సేవా కేంద్రంలో అన్నదాత పథకానికి సంబంధించిన రైతుల వివరాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు క్రాంతి రత్న, ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలి

విశాలాంధ్ర -చీమకుర్తి: మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గత నెల రోజుల పోరాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వివరించడం నిరసిస్తూ బుధవారం నుంచి పారిశుద్ధ్య కార్మికులు సమ్మెకు దిగటం జరిగింది. చీమకుర్తి పట్టణంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిమెంట్ యూనియన్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు. మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ కార్మికుల సమస్యల పట్ల మొండిగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తుందని, గత్యంతరం లేక కార్మికులు సమ్మెబాట పట్టారని,గత సమ్మె కాలపు ఒప్పందాలను జీవోలను వెంటనే విడుదల చేయాలని,పారిశుద్ధ్య పనులను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, జీవో 36 ప్రకారం ఇంజనీరింగ్ కోవిడ్ కార్మికుల వేతనాలు చెల్లించాలని, సంక్షేమ పథకాన్ని కార్మికులందరికీ అమలు చేయాలని రిటైర్మెంట్ గ్రాడ్యుటీ ఇవ్వాలని,దహన సంస్కారాలకు 20000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పాలేటి ఏడుకొండలు, పాటిబండ్ల పద్మ, టి.నరసయ్య, కోటేశ్వరరావు, ఈ.నాగయ్య, బి.ఏడుకొండలు, పిచ్చయ్య, గోవిందు, కోటేశ్వరరావు,చిన్నమ్మ,విజయ కార్మికులు పాల్గొన్నారు.

నిపుణ్ భారత్ లక్ష్యాలు సాధించాలి

మండల విద్యాశాఖాధికారి కొండారెడ్డి

విశాలాంధ్ర-సి ఎస్ పురం : విద్యాశాఖ చేపట్టిన నిపుణ్ భారత్ కార్యక్రమాల లక్ష్యాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి అన్నారు బుధవారం సిఎస్పురం ఎస్టీ పాఠశాల మరియు అరిపాలెం పాఠశాలలను తనిఖీ చేసి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు విద్యా ప్రమాణాలలో వెనుకబడిన పిల్లల కోసం స్టర్ట్ నిర్దేశించిన రెమిడియల్ బోధనను ఆచరించాలని సూచించారు 1,2 తరగతుల విద్యార్థుల కోసం 45 రోజులు, 3,5 తరగతుల విద్యార్థుల కోసం 30 రోజులు, 6 వ తరగతి విద్యార్థుల కోసం 40 రోజుల పాటు స్కూల్ రెడీనెస్ కార్యక్రమం అమలు చేయాల్సి ఉందన్నారు ఈనెల 21వ తేదీ నుండి 26వ తేదీ వరకు 1,2 తరగతులు బోధించే ఉపాధ్యాయులకు ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు గుణాత్మక విద్య అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు స్వర్ణాంధ్రవిజన్ 2047 లక్ష్యాలతో గుణాత్మక విద్యకు కీలక ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు లక్ష్యాలను సమయానికి సాధించడం ద్వారా భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించేలా చూడాలని తెలిపారు మండలంలోని విద్యార్థులందరికీ ఇప్పటికే విద్యార్థికిట్లు అందించడం జరిగిందని విద్యార్థులతో బయోమెట్రిక్ అథెంటికేషన్ వేయించాలని సూచించారు ఎంఈఓ రాజాల కొండారెడ్డి వెంట ప్రధానోపాధ్యాయులు ఆంటోని, సి ఆర్ పి సతీష్ కుమార్ ఉన్నారు.

బీఎల్ వోలకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలం లోని వివిధ గ్రామాల్లోని 46 మంది బీఎల్వోకు ఓటర్ల జాబితా నిర్వహణపై నాగులుప్పలపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా నిర్వహణలో బీఎల్ వోలు కీలకంగా వ్యవహరించాలన్నారు. రాజకీయ ఒత్తిడులకు తలొగ్గకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో వీఆర్వో సుబ్బరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీకి ఆహ్వానం

విశాలాంధ్ర-సిఎస్పురం : మండలంలోని మిట్టపాలెం గ్రామంలో వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో నేడు నారాయణస్వామి వారి ఆరాధన కార్యక్రమంనకు కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ను మర్యాదపూర్వకంగా కలిసి నేడు జరగబోయే శ్రీ నారాయణస్వామి వారి ఆరాధన కార్యక్రమంనకు తప్పనిసరిగా రావాలని ఆహ్వాన కరపత్రాన్ని శ్రీ నారాయణస్వామి ఆలయ ఈవో గిరి రాజు నరసింహబాబు అందజేసి ఆహ్వానించారు.

రీ సర్వేలో లోపాలపై ఇన్‌చార్జి వీఆర్ఓపై విచారణ

విశాలాంధ్ర - తాళ్లూరు: శివరాంపురం రీ సర్వే చేసిన లోపాలపై గ్రామ రైతుల ఫిర్యాదు మేరకు బుధవారం విచారణ నిర్వహించారు. జిల్లా రెవిన్యూ ఇన్స్పెక్టర్ పీవీ రమణ, డిప్యూటీ సర్వేయర్లు భాస్కర్, పరిశుద్ధ రావు, మండల సర్వేయర్ మహేష్లు పాల్గొని విచారణ నిర్వహించారు. గతంలో గ్రామ సర్వేయర్, ఇన్‌చార్జి విఆర్ఓగా పనిచేసిన చంద్రశేఖర్ రెడ్డి రైతులకు విస్తీర్ణాల నమోదులో లోపాలు చేసారని, కేవలం కొంత మందిని ఇబ్బందులకు గురిచేసారని గ్రామ నాయకుడు కళ్యాణ్, మాజీ ఎంపీటీసీలు లక్ష్మి నారాయణ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. తహసీల్దార్ లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో కార్యాలయంలో విచారించగా తాను పని వత్తిడిలో రెండు గ్రామాలకు ఇన్‌చార్జి విఆర్ఓగా ఉండటంతో కొన్ని లోపాలు జరిగి ఉండవచ్చని ఇన్‌చార్జి వీఆర్ఓ అధికారులకు విన్నవించారు. పూర్తి స్థాయి నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామని డీఐ పీవీ రమణ, డిప్యూటీ సర్వేయర్లు తెలిపారు.

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

సీడీపీఓ పి.సరోజిని

విశాలాంధ్ర-పామూరు : బాల్య వివాహాలు నిర్వహించినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తప్పవు అని కనిగిరి సీడీపీఓ పి.సరోజిని హెచ్చరించినారు. బుధవారం పాబోలువారిపల్లిలో ఎల్లావుల నారాయణ, కుమారిల 16 సంవత్సరాల కుమార్తెకు బాల్య వివాహం చెయ్యబోతున్నారనే సమాచారం అందుకున్న సరోజిని గ్రామాన్ని సందర్శించి బాలిక కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. సిడిపిఓ సరోజిని మాట్లాడుతూ ప్రభుత్వం బాల్య వివాహాలపై కఠిన చట్టాలు వచ్చాయని అందుకు పాల్పడేవారు ఎంతటి వారైనా శిక్షకు గురికాక తప్పదని హెచ్చరించారు .మండలంలో ఎక్కడైనా బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్టు తమ దృష్టికి వస్తే పోలీసులకి గాని, ఐసిడిఎస్ వారికి గాని, స్వచ్ఛంద సంస్థలకు గాని, 1098 హెల్ప్ లైన్‌కి తెలియజేయాలన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం 2 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష, ఒక లక్ష రూపాయల వరకు జరిమానా విధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ గోళ్ల పద్మజ, మహిళా పోలీస్ హరిత, బంగారు బాల్యం కమిటీ సభ్యులు, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్,అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వెంకట్రావుకు సన్మానం

విశాలాంధ్ర -చీమకుర్తి : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చీమకుర్తి విశాల సహకార పరపతి సొసైటీ చైర్మన్గా నూతనంగా నియమితులైన టిడిపి సీనియర్ నాయకులు పూనాటి వెంకట్రావుని కలిసి శాలువా, పూల మాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవసాయ రంగంలో రైతులకు సబ్సిడీ విత్తనాలు ఎరువులు, సకాలంలో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేవీసీ వ్యవస్థాపక అధ్యక్షులు పేరం శ్రీనివాసరావు, ముస్లిం డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్ భాషా, బీసీ రాష్ట్ర నాయకులు బత్తుల మల్లికార్జున, జాతుల కవి పిన్నిక శ్రీనివాసరావు, గ్రీన్ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

చీరాల సదస్సును విజయవంతం చేయాలి

జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దార

విశాలాంధ్ర -తాళ్లూరు: 40 ఏళ్ల దళిత ఉద్యమం కార్యాచరణపై ఈనెల 17న చీరాలలో జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చెయ్యాలని జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దార అంజయ్య కోరారు. తాళ్లూరులో అంబేద్కర్ కమ్యూనిటి బిల్డింగ్ వద్ద జరిగిన సమావేశంలో నిర్వహించారు. కారంచేడు ఉద్యమం జరిగి 40 ఏళ్లు నిండిన సందర్భంగా చీరాలలో కారంచేడు మృత వీరులకు విజయనగరం కాలనీలో నివాళులర్పించనున్నట్లు తెలిపారు. ఎన్‌జీఓ హోమ్ నందు దళిత ఉద్యమ భవిష్యత్ కార్యాచరణపై సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.

బిందు సేద్యంతో పూల తోట పెంపకం

విశాలాంధ్ర-సిఎస్ పురం : బిందు సేద్యం ద్వారా సాగునీరు ఆదా చేస్తూ పూల తోట పెంపకంలో భాగంగా బుధవారం కదిరి బాబురావు వ్యవసాయ, ఉద్యాన కళాశాలలో చామంతి మొక్కలను విద్యార్థులు నాటారు. దీనివల్ల విద్యార్థులు పూల తోట పెంపకంలో పూర్తి అవగాహన చేసుకుంటారు. అలాగే గ్రామీణ ప్రాంతాల రైతు సోదరులకు క్షేత్ర ప్రదర్శన ద్వారా వారికి అవగాహన కలుగజేసేందుకు కృషి చేయడం జరుగుతుందని కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్న గౌడ్ తెలిపారు.

కాలుష్య ప్రభావంతో వాతావరణంలో మార్పులు

విశాలాంధ్ర -తాళ్లూరు: కాలుష్య ప్రభావం వలన వాతావరణంలో అనూహ్య మార్పులు సంభవిస్తున్నాయని వ్యవసాయాధికారి ప్రసాద రావు అన్నారు. మండలంలోని విఠలాపురం , మాధవరం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వాయు కాలుష్యాన్ని తగ్గించే విధంగా కృషి చెయ్యాలని కోరారు. ఫెర్టిలైజర్స్, పురుగు మందుల పిచికారి తగ్గించాలని చెప్పారు. మొక్కలలో పైర్లలో జన్యు పరమైన లోపాలు వచ్చి దిగుబడులు మార్పులు వస్తున్నాయని అన్నారు. ఊహించని విధంగా చీడ లు వస్తున్నాయని చెప్పారు. మొక్కలను పెంచి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించాలని సూచించారు.

వెంకటరెడ్డికి ఏపీటీఎఫ్ సత్కారం

విశాలాంధ్ర-సి ఎస్ పురం : ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) నాయకత్వంలో సింగిల్ విండో చైర్మన్ వెంకటరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి వెంకటరెడ్డి తమ ప్రభుత్వ విధానాల ద్వారా విద్యావ్యవస్థలో సాగిస్తున్న పురోగతిని అందరికీ వివరించారు. ఆయన భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు నిర్వహించాలని ఏపీటీఎఫ్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా గతంలో వీరు పాఠశాల లకు చేసిన సేవలను ఏపీటీఎఫ్ నాయకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు విద్యావ్యవస్థ అభివృద్ధికి ప్రభుత్వంతో కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు తోట శ్రీనివాసులు, జె ఎస్ ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, జి.రామకృష్ణ, డి సుబ్బరాయుడు, దండే శ్రీనివాసులు, బి రవీంద్ర, షేక్ హమ్మద్, యన్ గాంధీ సి ఆర్ పి సతీష్, సిహెచ్ హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

జేపీ చెరువులో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పని చేస్తామని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం రాచర్ల మండలంలోని జేపీ చెరువులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిగా పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ 2045 కార్యం ద్వారా అనేక పథకాలను రూపొందిస్తుంది అన్నారు. ఏడాది పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశంకే దక్కిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల 4000 పంపిణీ, తల్లికి వందనం తదితర పథకాలతో పేద వర్గాలకు పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత టిడిపికి దక్కిందన్నారు. గ్రామంలో ప్రభుత్వం సాధించిన పథకాల వివరాలు తో కూడిన పాంప్లెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య, రాచర్ల మండల టిడిపి అధ్యక్షుడు కటికే యోగానంద సీనియర్ నాయకుడు సొసైటీ అధ్యక్షుడు గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి ఎంపీటీసీ జె ట్టు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు గుర్రం దానియేలు మైనార్టీ నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయండి

ప్రవీణ్‌రెడ్డికి మాజీ సీఎం జగన్మోహన్ సూచన

విశాలాంధ్ర-గిద్దలూరు : కిందిస్థాయి కార్యకర్తలను నాయకులను కలుపుకొని కలిసికట్టుగా పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచించారు. గిద్దలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని ప్రస్తుత పరిస్థితులపై జగన్మోహన్‌రెడ్డి ప్రవీణ్ కుమార్‌రెడ్డితో ఆరా తీశారు. తర్వాత ఇరువురు కాసేపు ముచ్చటించారు. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు చురుగ్గా చేపట్టాలని కార్యకర్తలను అందర్నీ కలుపుకుంటూ ముందుకు వెళ్లాలని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డికి సూచించారు. కార్యక్రమంలో రాచర్ల మండల నాయకులు పోతిరెడ్డి శంకర్ రెడ్డి,సత్య వోలు మాజీ సర్పంచ్ రంగస్వామి రెడ్డి, చోళవీడు ఎంపీటీసీ టి.సుబ్బరాయుడు, ముడియం వెంకట్రామిరెడ్డి పులి రమణ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

ఎర్ర ఖాజావలికి నివాళులు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని వెరీపాడుకు చెందిన ఎర్ర ఖాజావలి పామూరులో నివాసం ఉంటున్నారు. ఎర్ర ఖాజావలి అనారోగ్యము తో మృతి చెందారు. బుధవారం ఈ విషయం తెలుసుకున్న మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుసేన్ రెడ్డి ఎర్ర ఖాజావలి పార్థీవ దేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. పట్టణ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు ఎమ్ ఐటీ రసూల్, మచ్చ బాషా, నాయబ్ రసూల్, షావుల్ నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో తనిఖీ

విశాలాంధ్ర - వినుకొండ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వ్యవ సాయ శాఖ డైరెక్టర్ ఎస్ డిల్లీ రావు ఆదేశాల మేరకు బుధ వారం అంతర జిల్లా కమిటీలుగా ఏర్పాటైన అధికారులు ఏలూరు జిల్లా కోట రామ చంద్రపురం, సహాయ వ్యవసాయ సహాయకులు పిజి బుజ్జిబాబు, విజయవాడ రీజినల్ విజిలెన్స్ విభాగం ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహమ్మద్ ఉమర్ , సత్తెనపల్లి మండల వ్యవసాయ అధికారి బి సుబ్బారెడ్డి సత్తెనపల్లి, వినుకొండ మండల వ్యవసాయ అధికారి జీ వరలక్ష్మిలు బుధవారం వినుకొండ పరిధిలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు షాపులను తనిఖీ చేశారు. ప్రతి డీలరు తప్పనిసరిగా స్టాక్ బోర్డు నిర్వహించాలన్నారు.

పీసీపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా పరిమి ఈశ్వరరావు

- 2024 ఎన్నికలలో కూటమి గెలుపు కోసం చురుకుగా పనిచేసిన వైనం
- ఈశ్వరరావు రాజకీయ ప్రస్థానంలో మరో మైలురాయి
- పీఏసీఎస్ చైర్మన్ పదవితో కూటమి శ్రేణుల్లో నూతనోత్తేజం
- ఎమ్మెల్యే ఉగ్ర సహకారం మరవలేనిదన్న ఈశ్వరరావు

విశాలాంధ్ర-పీసీపల్లి :
పీసీపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా నియమితులైన పరిమి ఈశ్వరరావు ఎవరు? ఇతనికే చైర్మన్ పదవి ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది? కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఈశ్వరరావు పైనే నమ్మకం ఉంచి సింగిల్ విండో చైర్మన్‌గా ఎందుకు నియమించారు... అనే పూర్తి సమాచారం విశాలాంధ్ర కథనంలో చూద్దాం.... వివరాల్లోకి వెళితే పీసీపల్లి మండలం పెద అలవలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని వెంగళాపురం గ్రామానికి చెందిన పరిమి ఈశ్వరరావు వృత్తి రీత్యా బెంగుళూరులో ఉంటూ వ్యాపారం కొనసాగిస్తున్నారు. అప్పటివరకు ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లి మండలం పెదఅలవలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పాలేటి గంగ వద్ద కాకతీయ కమ్మ అన్నదాన సత్రం చైర్మన్‌గా ఉంటూ తిరుణాల సర్పంచ్ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భాలలో మాత్రమే గ్రామానికి వచ్చి వెళుతూ ఉండేవారు. వెంగలాపురం గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరిస్తూ తనదైన ముద్ర వేసుకున్నారు. 2024 ఎన్నికల వరకు రాజకీయంలో పెద్దగా పరిచయం లేని పరిమి ఈశ్వరరావు 2024 ఎన్నికలలో అతను ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు. గతంలో ఇతర పార్టీలకు కంచుకోటగా ఉన్న పెద అలవలపాడు పంచాయతీ మారిన రాజకీయ పరిణామాలతో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బరిలో నిలవడంతో ఉగ్ర నరసింహారెడ్డి పై అభిమానంతో పెద అలవలపాడు పంచాయతీలో ఉగ్రకు తిరుగులేని మెజారిటీ సాధించి పెట్టాలని ఉద్దేశంతో 2024 ఎన్నికల్లో పెద అలవలపాడు పంచాయతీ పరిధిలోని కమ్మ సామాజిక వర్గాన్ని ఏకతాటిపై తెచ్చి ఉగ్రకు మెజారిటీ సాధించి పెట్టడంలో తన వంతు కృషి చేశారు. ముఖ్యంగా వెంగళాపురం గ్రామంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు ఎక్కువగా ఉండటంతో కమ్మ సామాజిక వర్గాన్ని ఏకతాటిపై తెచ్చి ఉగ్ర గెలుపునకు కృషి చేశారు. తన రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడుగా ముందుకు సాగుతూ పట్టుదల క్రమశిక్షణ కమిట్మెంట్ ఆయన పెట్టుబడి లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. ఈ గుర్తింపుతో నేడు పిసిపల్లి పిఎసిఎస్ చైర్మన్‌గా శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం నియమించడంతో మండల వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు కూటమి శ్రేణులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత స్థానం

2024 ఎన్నికల ముందు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రచారంలో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం గత ఎన్నికల్లో పెద అలవలపాడు పంచాయతీ పరిధిలోని వెంగళాపురంలో ఉగ్ర నరసింహారెడ్డికి మెజార్టీ సాధించి పెట్టడంలో ఈశ్వరరావు కీలక పాత్ర పోషించారు.

కూటమి శ్రేణుల్లో నూతనోత్తేజం

పిఎసిఎస్ చైర్మన్‌గా పరిమి ఈశ్వరరావును నియమించడంతో కూటమి శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది. ఎల్లప్పుడు రైతులకు అండగా ఉంటూ రైతుల మేలు కోరుతూ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలన్న ఏకైక లక్ష్యంతో చైర్మన్‌గా ఎన్నికైన ఈశ్వరరావు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. శాసనసభ్యులు డాక్టర్ నరసింహారెడ్డికి రుణపడి ఉంటానని ఈశ్వరరావు తెలియజేశారు.

చంద్రబాబును జగన్ విమర్శించటం సిగ్గుచేటు

విశాలాంధ్ర - చిలకలూరిపేట : ఏం చేసైనా.. ప్రజల్ని ఎంతగా మోసగించైనా, ఏ విధంగా ఏమార్చైనా సరే ముఖ్య మంత్రి కావాలన్న దురాశతో జగన్ 2019లో ప్రజలకు అడ్డగోలుగా హామీ లిచ్చాడు. కొన్నిచోట్ల ప్రజలు అడగకుండానే వారి మెప్పుకోసం నోటికి పనిచెప్పాడు. తీరా అధికారం దక్కగానే హామీలన్నింటినీ కట్టగట్టి తాడేపల్లి ప్యాలెస్‌లో అటకెక్కించాడు. అలాంటి వ్యక్తి నేడు నిస్సి గ్గుగా 80శాతం హామీలు అమలుచేసిన చంద్రబాబును హామీలపై ప్రశ్నిస్తున్నాడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏరుదాటే దాక... ఏటిమల్లన్న. దాటా క బోడి మల్లన్న అన్నట్లుగా 2019 ఎన్నికల వేళ ప్రజ లకు అరచేతిలో స్వర్గం చూపించిన జగన్.. ముఖ్య మంత్రి కుర్చీలో కూర్చోగానే.. వారికి ముఖం చాటే శాడు. ఎక్కడ తాను చెప్పిన వాటిపై తనను నిలదీ స్తారోనన్న భయంతో పరదాలు.. పోలీసు పహారాల మధ్య దాక్కొని పాలన చేశాడు. చంద్ర బాబు 143 హామీలిచ్చాడని అబద్ధాలాడుతున్న జగన్ ముందు తాను ప్రజలకు చెప్పిన హామీలపై మాట్లాడాలి. హామీలు విస్మరించి ప్రజల్ని వంచిం చడం జగన్ నైజమైతే... చెప్పినవే కాదు.. ఇంకా ఎన్నో చేస్తానని నేరుగా ప్రజల్లోకి వెళ్లి చెప్పడం చంద్ర బాబు మేనరి జం అంటూ స్పష్టం చేశారు. 5ఏళ్లలో 30 లక్షల ఇళ్లు కట్టిస్తానని మాట ిచ్చి.. టీడీపీ కట్టించిన టిడ్కో ఇళ్లకు రంగులేసి పాడుపెట్టాడని, కార్పొరేట్ ఆసు పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసు పత్రుల్ని మారుస్తానని చెప్పి.. సర్కార్ దవాఖానాల్లో దూది...సిరంజీలు కూడా లేకుండా చేశాడని. చివరకు కరోనా సమయంలో ఆక్సిజన్ అందించలేని జగన్ అసమర్థత లక్షలాది చావులకు కారణమైందని గుర్తు చేశారు.

టెక్నాలజీ అందిపుచ్చుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

కేసుల వివరాలు మరింత పారదర్శకంగా ఉండేలా చేస్తూ, ప్రజలు తమ కేసుల స్థితిగతులను ఆన్‌లైన్‌లో తేలికగా తెలుసుకునే అవకాశం కలుగుతుంది. ప్రతి పోలీస్ స్టేషన్ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా క్రిమినల్ డేటాను ఎక్సెస్ చేయగల సామర్థ్యం కలిగిన కంప్యూటర్‌తో పనిచేయగలుగుతుందని, ఇది క్రైమ్ అనలిసిస్, డేటా ఇంటిగ్రేషన్, నేరాల నిరోధం వంటి అంశాల్లో కీలక పాత్ర పోషిస్తుంది. వర్చువల్ విచారణలు, వీడియో రికార్డింగ్, సాక్ష్యాల డిజిటల్ స్టోరేజ్ వంటి ఆధునిక విధానాలకు ఈ పరికరాలు ఉపయోగపడతాయి. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ గారి మార్గదర్శనంలో ఈ టెక్నాలజీ నవీకరణలో భాగంగా ఐసీజెఎస్ 2.0 ద్వారా ఈ సిస్టములను పంపిణీ జరిగిందన్నారు. పోలీస్ శాఖలో తక్షణ స్పందన, సమర్థ దర్యాప్తు, ప్రజలకు మెరుగైన సేవలందించే లక్ష్యంతో అమలవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, సీఐలు సుధాకర్, నాగరాజు, శ్రీనివాసరావు, విజయకృష్ణ, యన్. శ్రీకాంత్, హాజరత్తయ్య, డీటీసీ ఇన్స్పెక్టర్ షమీముల్లా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ఆర్‌ఐ లు సీతారామిరెడ్డి, రమణారెడ్డి ఎస్సైలు పాల్గొన్నారు.

సంక్షేమం దిశగా బాటలు

(మొదటిపేజీ తరువాయి)

అమలు చేసిన ఘనత సాధించామని చెప్పారు. అదేవిధంగా ఈనేలలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఆటో డ్రైవర్లకు ఆర్థిక చేయూత ఇస్తామని చెప్పారు. వీటితో పాటు ఎన్డీయే ప్రభుత్వం సహకారంతో రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టును పునఃనిర్మాణంలో పనులు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. మరో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... 33వేల కోట్లతో పింఛన్లు పంపిణీ చేస్తూ ఏపీ టాప్‌లో ఉందన్నారు. అలాగే రాష్ట్రంలో పవర్ ప్లాంటు ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం విచ్చలవిడి నిర్ణయాలతో విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడిందని పేర్కొన్నారు. ఈ ఏడాది పాలనలో తాము ఛార్జీలు పెంచలేదని, పెంచబోమని చెప్పారు. అలాగే నిరుద్యోగులకు 16500 డీఎస్సీ పోస్టుల భర్తీకి విద్యాశాఖ మంత్రి లోకేష్ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

- పొగాకు వేలం కేంద్రం ప్రారంభం..

సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ యార్డు నందు పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మంత్రులు కొబ్బరికాయ కొట్టి కేంద్రాన్ని ప్రారంభించారు. మండలం పరిసర ప్రాంతాల్లో ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, వైపాలెం ఇన్ ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్, కూటమి నాయకులు చేవూరి వాసురెడ్డి, అట్లా చిన్న వెంకటరెడ్డి, పెద్ద వెటంకటరెడ్డి, చింతా రామారావు, దుద్దేల చిన్న గాలెయ్య, ఆలూరి శ్రీనివాసరావు, దూపాటి ఏసోబు, పసుపులేటి కోటేశ్వరరావు, సన్నెబోయిన ఏడుకొండలు, గురుయాదవ్, గాడిపర్తి వెంకట్రావు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం ఉద్యమం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించనున్న రెండవ జిల్లా మహాసభ తొలి రోజున అద్దంకి పట్టణంలో భారీ ర్యాలీ బహిరంగ సభ ఉంటుందన్నారు. పార్టీ నిర్మాణ ప్రకారం ప్రతి మూడేళ్లకోకసారి జరుపునే జిల్లా మహాసభలను ఈ సారి సీపీఐ పార్టీ 100 ఏళు పూర్తి చేసుకున్న సందర్భంగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. సీపీఐ 100 ఏళ్ల పండుగను ఘనంగా నిర్వహించుకుందామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శామ్యూల్, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ జె రత్నకుమారి, అద్దంకి నియోజకవర్గ కార్యదర్శి చంద్ర శేఖర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెఎల్‌డి ప్రసాద్, ఏటగిరి శ్రీనివాసరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ముస్తఫా, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మేకల బిజిలిబాబు, చీరాల నియోజకవర్గ కార్యదర్శి చిరమల ప్రకాష్ బాబు, సహాయ కార్యదర్శి కె వీరాంజనేయులు, ఏఐటియు సీ కార్యదర్శి బాసి పైడయ్య, శాంతి, లక్ష్మీ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఎరువులు పురుగుమందులు విక్రయించే దుకాణాలపై చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ ఏడిఏ లు హెచ్చరించారు. బుధవారం మండలంలోని వివిధ ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల దుకాణాలపై వ్యవసాయ, విజిలెన్స్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా ఎరువుల లైసెన్స్ వివరాలు, ఫారం ఓ ఉన్న కంపెనీల లేదా డీలర్ల వద్ద నుండి మాత్రమే కొనుగోలు జరుగుతున్నాయా లేదా, స్టాక్ రిజిస్టర్, బిల్లు పుస్తకాలు ప్రభుత్వం నిర్దేశించిన నమూనాల ప్రకారం నిర్వహిస్తున్నారా, పురుగుమందుల గడువు తేదీ, జీఎస్టీ లో అనుమతి పొందిన గోడౌనులు తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీలలో భాగంగా ఎరువుల లైసెన్సులో ఫారం లేని లక్షా 38 వేల రూపాయల విలువచేసే ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేసి వాటి యొక్క అనుమతి పత్రాలు ఎరువుల లైసెన్స్ నందు పొందుపరిచిన తర్వాత మాత్రమే అమ్మకాలు చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి మొహమ్మద్ ఫరూక్, వ్యవసాయ సహాయ సంచాలకులు మైలవరం ఎం శ్రీనివాసరావు, రేపల్లె ఏ లక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం నుండి మోహన్ రెడ్డి, విజిలెన్స్ కానిస్టేబుల్ గోపి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - పర్చూరు : స్థానిక నేతాజీ వృద్ధాశ్రమంలో బుధవారం వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోట శ్రీనివాస రావు ధర్మపత్ని మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ప్రసన్న దంపతుల కుమార్తె డాక్టర్ ఆశాలత జన్మదిన వేడుకలు వృద్ధాశ్రమంలో ఘనంగా జరిగాయి. వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. వృద్ధాశ్రమ యాజమాన్యం ఆశాలతకు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కోటా దంపతులకు ధన్యవాదాలు తెలిపారు.

విత్తన కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : రైతులు విత్తన కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఎస్ వి పి కుమారి అన్నారు. మండలంలోని తనుబొద్దివారి పాలెం, మున్నంగి వారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాధికారి కుమారి మాట్లాడుతూ విత్తన కొనుగోలులో జాగ్రత్తలు తీసుకోవాలని , లైసెన్స్ ఉన్న డీలర్ల దగ్గరనే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. రబీలో శనగ సాగు చేసే రైతులు పొలాలను ఖాళీగా ఉంచకుండా పచ్చిరొట్ట పంట, పెసర, మినుము ఏదో ఒకటి సాగు చేసుకొని రబీలో శనగ వేసుకోవాలన్నారు. వి ఏ ఏ సుదర్శిని, రైతులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యం అని టీడీపీ యువ నాయకులు కిషోర్ రెడ్డి అన్నారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు మండలంలోని కోమలి గ్రామంలో సుపరిపాలనలో-తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందించారు.అలాగే గ్రామ ప్రజల అవసరాలు, సమస్యలు ఏమన్నా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.యువత, మహిళ, రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, నర్రా గోపి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులకు ప్రణాళికలు

- అర్హులందరికీ నివాస స్థలాలు, ఇళ్లు
- ప్రణాళిక బద్ధంగా సీసీరోడ్లు డ్రైనేజీల నిర్మాణం
- గొల్లపాలెం మోడల్ గ్రామంలో తీర్చిదిద్దాలి
- మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - పర్చూరు : గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి గ్రామంలో అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో వసతులు కల్పించేల అద్భుత ప్రణాళికలు రూపొందించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన చిన్నగంజాం మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికా బద్ధంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను గుర్తించాలన్నారు. ప్రజలకు నిత్యం అవసరమయ్యే రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, మంచి నీటి సమస్యకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో వర్షాకాలం దృష్ట్యా శానిటేషన్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, మురుగు నీరు ఎక్కడ నిల్వ లేకుండా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా మంచినీట నందించాలని ప్రణాళికలో చేపట్టిందన్నారు. ప్రతి ఇంటికి పైపులైన్ నిర్మాణం చేపడుతుంద న్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. నియోజకవర్గంలో అర్హులందరికీ స్థలాలు అందిస్తామన్నారు. చినగంజాం మండలం గొనసపూడిలో అర్హులకు ఇంటి స్థలాలు అందించేందుకు శరవేగంగా చర్యలు చేపట్టాలని తహసీల్దార్ ప్రభాకర్ ను ఆదేశించారు. చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయతీ పరిధిలోని గొల్లపాలెం గ్రామాన్ని మోడల్ గ్రామంలో తీర్చిదిద్దేందుకు అద్భుత ప్రణాళికలు రచించాలన్నారు. సీఎం చంద్రబాబు స్వయంగా గ్రామాన్ని సందర్శించి గ్రామ అభివృద్ధికి బాటలు వేశారని పేర్కొన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేలా అన్ని శాఖలు పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు. ఇప్పటికే గ్రామంలో సీసీరోడ్లు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఇంటికి సోలార్ సిస్టం ఏర్పాటు చేసేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికలు రచించాలన్నారు. ఈ సమావేశంలో తాసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, పిఆర్ ఏఈ దాస్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బసవ రాణి ,ఏపీఓ లక్ష్మి దేవి, ఏపీఎం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

మైక్రోఫైనాన్స్ ఆగడాల నుంచి కాపాడండి

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని బైటమంజులూరు గ్రామానికి చెందిన ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గ ప్రజలు మైక్రో ఫైనాన్స్ సంస్థల వారి వేధింపుల నుండి రక్షించమని పంగులూరు మండల తహసీల్దార్ పోపూరి సింగారావుని బుధవారం ఆశ్రయించారు. బైట మంజులూరు గ్రామంలోని 15 మంది ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన కూలి పని చేసుకునే పేదవారు ఐఐఎఫ్ఎల్, ఫైవ్ స్టార్, బజాజ్ ఫైనాన్స్,ఐరఫ్ థిన్ క్రెడిట్, మెరిటాస్ మైక్రో ఫైనాన్స్ సంస్థలలో తమ ఇల్లు ఇళ్ల స్థలాలను తాకట్టుపెట్టి అప్పు తీసుకొని కొంతకాలం సక్రమంగా కిస్తీల సొమ్ము చెల్లించినట్లు తెలిపారు. ఈ మధ్యకాలంలో యాక్సిడెంట్ వలన అనారోగ్యానికి గురికావడం వలన మంచాన పడిన పరిస్థితులలో కిస్తీల సొమ్ము కట్టడం కొంత ఆలస్యమైనదనే నెపంతో సదరు మైక్రో ఫైనాన్స్ వారు తమ ఇళ్ల వద్దకు వచ్చి తమపై దాడి చేసి తమ ఇళ్ల పైన ఈ ఇల్లు ఫైనాన్స్ సంస్థల తాకట్టులో ఉన్నవి అని రాతలు రాసి ఇళ్ల తలుపులకు తాళాలు వేసి బలవంతంగా తమను బయటకు వెళ్ళమని బెదిరిస్తున్నారని అప్పు తీసుకునే సమయంలో 1రూపాయి 50 పైసలు వడ్డీ అని చెప్పి ఇప్పుడు 7 రూపాయలు చొప్పున వడ్డీ వసూలు చేస్తున్నారని అదేమని అడగగా మాకు తెలియదు మా పై సిబ్బందని అడగండి అని నిర్లక్ష్యంగా సమాధానం చేపుతున్నారన్నారు. అలాగే అప్పు తీసుకునే సమయంలో రుణ గ్రహీతల పేరు మీద ఇన్సూరెన్స్ చేశారని దానికి కూడా డబ్బులు వసూలు చేశారని ఒకవేళ మధ్యలో రుణ గ్రహీతలు చనిపోతే అక్కడినుండి డబ్బులు కట్టే పనిలేదని అలాగే అప్పటివరకు కట్టిన డబ్బులు తిరిగి ఇస్తామని కూడా అప్పు తీసుకునే సమయంలో మైక్రో ఫైనాన్స్ వారు చెప్పారని తాతపూడి పెద్దన్న తండ్రి సుబ్బారావు, పాలపర్తి వెంకటేశ్వర్లు తండ్రి సుబ్బారావు ఇప్పుడు చనిపోగా చనిపోయిన వారి తాలూకు కిస్తీల సొమ్ము కూడా మొత్తం చెల్లించాలని లేకపోతే ఇంటికి తాళాలు వేస్తామని భయభ్రాంతులను చేస్తూ కేకలు వేస్తూ మానసికంగా, సామాజికంగా వేదనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మైక్రో ఫైనాన్స్ సంస్థల ఆగడాలకు అడ్డుకట్ట వేసి, తమకు రక్షణ కల్పించాలని ఆగిన కిస్తీల సొమ్ము చెల్లించడానికి కొంత గడువు కాలము ఇప్పించాలని తహసీల్దారును కోరుతూ విజ్ఞాపన పత్రం అందజేశారు. వినతి పత్రం అందించిన బాధితులలో ఏ ఇమ్మానుయేలు, సిహెచ్ నాగార్జున, పి నవీన్,పి యెహోషువ, టి గోవర్ధన్,టీ చిన్నమ్మాయి, పి సీతమ్మ, కె ఇస్సాకు, ఎస్ నిర్మల, టి నాగేశ్వరరావు, ఎస్ పెద్దమని, ఎం.జయరావు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర - వేమూరు : ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ఉద్దేశమని టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన వేమూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఎక్సరే ప్లాంటును బుధవారం వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని పరిసర గ్రామాల ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందించేందుకు వైద్యశాల లో అన్ని వసరులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే అన్ని విభాగాలకు చెందిన వైద్యులను నియమించడం జరిగిందని మరికొన్ని సేవల కొరకు శాసనసభ్యులు ఆనందబాబు ప్రత్యేక దృష్టితో కృషి చేయడం జరుగుతుందన్నారు. వైద్యులు, సిబ్బంది సేవా భావంతో రోగులకు సేవలు అందించాలని కోరారు. .ప్రతి ఒక్కరు తమ విధులను నిర్వర్తించే విషయంలో అలసత్వం చూపవద్దన్నారు. ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ జరీనా పర్వీన్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు గొట్టిపాటి నరహరి, వేల్పుల రవి, టిడిపి నాయకులు వీరాంజనేయ ప్రసాద్ ఘంటా శ్రీనివాసరావు కోగంటి రాజేష్, సుధీర్ బాబు,వివిధ విభాగాలకు చెందిన వైద్యులు సిబ్బంది ఉన్నారు.

శ్రీ నారాయణ స్వామి ఆరాధనకు ఎమ్మెల్యే ఉగ్రకు ఆహ్వానం

విశాలాంధ్ర-సి ఎస్ పురం : మండలంలోని, మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానములో నేడు గురువారం శ్రీ నారాయణ స్వామి వారి ఆరాధన కార్యక్రమము సందర్భంగా కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి కనిగిరి వారి కార్యాలయము వద్ద కలిసి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు వార్లు కరపత్రం అందజేసి శ్రీ నారాయణ స్వామి ఆరాధనకి తప్పకుండా విచ్చేయాలని వారు ఎమ్మెల్యేని కోరారు.

భావపురి రియల్ ఎస్టేట్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడుగా బొట్టు కృష్ణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : భావపురి రియల్ ఎస్టేట్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా బొట్టు కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కార్యదర్శి రమేష్ తెలిపారు. నూతన కమిటీ లో మొత్తం 15 మంది కార్యవర్గసభ్యులు ను ఎన్నిక చేసినట్లు ఆయన తెలిపారు.

ప్రజలకు అందుబాటులో రెవెన్యూ సేవలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : విఆర్వోలు గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సేవలను సకాలంలో అందిస్తూ రెవెన్యూ శాఖ కు మంచి పేరు తీసుకురావాలని బాపట్ల తహసీల్దార్ షలీమా అన్నారు.గ్రామాలలో ప్రజలకు ఏదైనా భూ సమస్యలు వస్తే వీలైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు ఉన్నత అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు.రెవెన్యూ సేవల కోసం దరఖాస్తు చేసిన పత్రాలను క్షుణంగా పరిశీలించి ప్రజలకు ఇబ్బంది లేకుండా తక్షణమే సమస్యలను పరిష్కరించాలని విఆర్వోలను ఆదేశించారు.

పారిశుద్ధ్య కార్మికులకు శానిటేషన్ కిట్స్ అందజేత

విశాలాంధ్ర - నిజాంపట్నం : పారిశుద్ధ్య పనులు చేసే సమయంలో పారిశుద్ధ్య కార్మికులు తప్పనిసరిగా శానిటేషన్ కిట్స్ ధరించాలని ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి అన్నారు.మండలంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీనివాసరావు అధ్యక్షతన ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి శానిటేషన్ కిట్స్ లను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో నాగలక్ష్మి మాట్లాడుతూ నమస్తే పథకం కింద వ్యర్థాలను ఎరుకునేవారు, పారిశుద్ధ్య కార్మికులకు వృత్తిపరమైన గుర్తింపు కార్డులు, పిపిఈ కిట్లు, సామాజిక భద్రత, ఆర్థిక చేరిక, ఆరోగ్య ప్రయోజనాలు, నైపుణ్య మెరుగుదల శిక్షణ అందించి వారికి సాధికారత కల్పిస్తారని తెలిపారు.ఈ పథకంలో నమోదైన వారికి అధికారిక గుర్తింపు, భద్రత - నైపుణ్యాలు, సామాజిక రక్షణకు ప్రాప్యత, మౌలిక సదుపాయాలకు ప్రాప్యత, ఆర్థిక సహాయానికి ప్రాప్యత ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ గురుకులాల్లో ఖాళీ సీట్ల భర్తీ ఆహ్వానం

విశాలాంధ్ర- చీమకుర్తి: చీమకుర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం (బాలికల)పాఠశాలలో , కళాశాల నందు పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం నందు ఖాళీ సీట్లుకు దరఖాస్తులను 17వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరించ బడునని, పదో తరగతి నందు ప్రవేశం పొందుటకు 9వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 60 శాతం మార్కులు సాధించిన వారు మాత్రమే అర్హులని, అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం నందు 50 శాతం మార్కులు సాధించిన వారు అర్హులని ప్రిన్సిపాల్ వెంకట పద్మావతి ఒక ప్రకటనలో తెలియజేశారు.

చీరాల మున్సిపల్ చైర్మన్‌గా సాంబశివరావు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఉత్కంఠ వీడింది... చీరాల మున్సిపల్ చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందోనన్న చీరాల ప్రజలకు సమాధానం దొరికింది. చీరాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధిష్టానం ప్రతిపాదించిన చీరాల మున్సిపల్ 19వ వార్డు కౌన్సిలర్ మించాల సాంబశివరావు మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. చీరాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పేరును అధిష్టానం సీల్డ్ కవర్లో మంత్రి కొలుసు పార్థసారథి ద్వారా పంపించడంతో ఆయన ఎన్నిక లాంఛనమే అయ్యింది. హాజరైన అందరూ ఆయనకు మద్దతు తెల్పడంతో మున్సిపల్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక తర్వాత ఆయన అభిమానులు బాణా సంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఎక్స్ అఫిషియో మెంబర్‌గా హాజరైన బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్, శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్యల సమక్షంలో సాంబశివరావు బాధ్యతలు స్వీకరించారు. కౌన్సిలర్లు, అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యేలు నేతృత్వంలో పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తానని మాజీ మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు.

పొత్తూరి సుబ్బయ్య భావోద్వేగం

చీరాల మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్, మొదటి నుండి చైర్మన్ పదవికి పోటీ పడిన పొత్తూరి సుబ్బయ్య చైర్మన్‌గా మించాల సాంబశివరావు పేరు ప్రకటించగానే సభ నుండి భావోద్వేగంతో బయటకు వెళ్లారు. విలేఖర్లతో మాట్లాడుతూ తాను రాజకీయాల్లోకి వచ్చి ఆస్తులు కోల్పోయానని, మూడవసారి పదవి రాకుండా మోస పోయానని, ముందుగా పార్టీ లోకి వచ్చి తెదేపా కోసం కృషి చేసానని అన్నారు. తర్వాత జరగవలసిన వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. డీ ఆర్ ఓ గంగాధర్, ఆర్డీఓ టి చంద్ర శేఖర్ నాయుడు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, డీ ఎస్పీ మొహమ్మద్ మోయిన్, ఇతర అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. బ్యారికేడ్లు పెట్టి ట్రాఫిక్ ను నియంత్రించారు. అనుమతి కార్డులు ఉన్న పాత్రికేయులకు మాత్రమే లోపలికి ప్రవేశం కల్పించారు.

మాదిగల ఆత్మ గౌరవాన్ని కాపాడండి

దళితులను వేధిస్తున్న టీపీవోపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మాదిగల ఆత్మ గౌరవాని కాపాడాలని దళిత కుటుంబాలను వేధిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు తగరపు రవికుమార్ డిమాండ్ చేశారు. మాదిగల స్థలానికి న్యాయమైన సర్వే చేయించాలని ఎమ్మార్పీఎస్ జండా దిమ్మను తొలగించడానికి ఆయన తీవ్రంగా ఖండించారు. దళిత కుటుంబాలను వేధిస్తున్నటువంటి టిపిఒపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మునిసిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డికి అర్జీ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల పట్టణంలోని 3 వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ నివాసిని బాపట్ల నుంచి పెద్దనందిపాడు వెళ్ళు ఫ్లైఓవర్ డౌన్లో స్మశానానికి వెళ్ళు దారిలో మా పూర్వీకులు గత 80 సంవత్సరాల నుంచి అదే స్థలంలో నివాసం ఉంటున్నామన్నారు. ప్రభుత్వం వారు 1992 వ సంవత్సరంలో మా తాత తగరపు అంకులుకి బీఫారం పట్టా ఇచ్చారన్నారు. మట్టి ఇల్లు నిర్మించుకొని నివసిస్తూ వరండాలో టీ బంకు నడుపుకుంటూ బ్రతుకుతున్నామన్నారు. అయితే గత రెండు సంవత్సరముల క్రితం మా ఇంటి వెనక ఉన్న స్థలాన్ని కొత్త ఏడుకొండలు అనే కాంట్రాక్టర్ కొనుగోలు చేసి మమ్మల్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారి కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ కాంట్రాక్టర్ స్థానిక ఎమ్మెల్యే వద్దకు వెళ్లి మరలా మునుపటిలాగే ఇబ్బందులు గురిచేస్తున్నాడన్నారు. గత నాలుగు రోజుల నుంచి టౌన్ ప్లానింగ్ వారు మీరు రోడ్డు ఆక్రమించుకుని ఉన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కి చెందిన మా మాదిగల ఆత్మగౌరవమైన జెండా దిమ్మను కూడా రాత్రి 7 గంటలకు టౌన్ ప్లానింగ్ వారు తొలగించారన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాలు నాయకులు ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కాగిత కోటేశ్వరావు, మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు,బహుజన సమాజ్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు గుడే రాజారావు, బీమ్ ఆర్మీ బాపట్ల జిల్లా అధ్యక్షులు వినయ్ కుమార్,మాల మహానాడు బాపట్ల జిల్లా అధ్యక్షులు మంచాల ఆనంద్,సిపిఎం కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా కార్యదర్శి కోలా శరత్,ఎమ్మార్పీఎస్ బాపట్ల టౌన్ ఇంచార్జ్ తాళ్లూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కర్లపాలెం : అగ్ని ప్రమాద బాధితులకు సహాయం అందించటం సంతోష దాయకం మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. కర్లపాలెం మండలం సమ్మెటవారిపాలెం గ్రామంలో అగ్నికి ప్రమాదలో సర్వం కోల్పోయిన సమ్మెట శ్రీనివాసరెడ్డి గృహాన్ని పరిశీలించి ఆ కుటుంబానికి రూ. 12,500 రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ సైనికులతో కలసి అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వం కోల్పోయిన అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందన్నారు. వీలైనంత మంది సహాయం చేయడం వలన బాధితులను ఆదుకోవచ్చుని పిలుపునిచ్చారు. బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చలికొండ వెంకట కృష్ణారావు, జనరల్ సెక్రటరీ షేక్ మోహినుద్దీన్, రాష్ట్ర అసోసియేషన్ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు, బాపట్ల జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలా సాంబశివ రెడ్డి,గ్రామ పంచాయతీ సర్పంచ్ పిట్టు నాగంజనేయ రెడ్డి, రెడ్డి సేవా మిత్ర అధ్యక్షులు నంగు గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

పంటల బీమా చేయించుకోవాలి

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండల పరిధిలోని కొండమూరు, జనకవరం గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి కౌలు రైతు తప్పనిసరిగా కౌలు కార్డు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు కలిసి తీసుకోవాలన్నారు. పంట కౌలు రైతు పేరు మీద నమోదు రాయితీపై విత్తనాలు పంట నష్టం జరిగితే పరిహారం పొందవచ్చు అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధరకు పండించిన పంటలు అమ్ముకోవచ్చని, పంటల బీమా చేయించుకుని బీమా పరిహారం పొందుటకు కూడా అవకాశం ఉందని తెలిపారు. ఈ సంవత్సరం పొగాకు పంట సాగు చేయొద్దని దాని బదులు జొన్న, మొక్కజొన్న , అపరాలు పంటలను సాగు చేయవలసిందిగా కోరారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద మినుము, పెసర, కంది పంటలకు జులై 30 వ తారీకు లోపు వరి పంటకు ఆగస్టు 15 తారీకు లోపు లోన్ తీసుకునేవారు మీ సేవ కేంద్రాల్లో ప్రీమియం చెల్లించవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అసిస్టెంట్ జె. దినేష్,నవనీత రైతులు తదితరులు పాల్గొన్నారు.

దిగుబడి కోసం పచ్చి రొట్ట పైర్లు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం లోని బుర్లవారిపాలెం, పిట్టువారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని చీరాల మండల వ్యవసాయ అధికారి వి నిర్మలా దేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల వ్యవసాయ సహాయ వ్యవసాయ సంచాలకులు టి రత్నకుమారి మాట్లాడుతూ రైతులందరూ జీలుగ ఇతర పచ్చిరొట్ట పైర్లు వేయడం ద్వారా భూమిలో సేంద్రీయ ఎరువును పెంపొందించుకుని, నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని తెలిపారు. వి ఏ ఏలు శ్రావ్య, పావని, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అరివేములలో సుపరిపాలన తొలి అడుగు

విశాలాంధ్ర-సి ఎస్ పురం : సుపరిపాలన – తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు బొమ్మన బో యిన వెంగయ్య ఆధ్వర్యంలో అరివేముల గ్రామపంచాయతీలోని బూత్ నెంబర్ 70, 71 లలో డోర్ టు డోర్ కార్యక్రమము బుధవారం జరిగింది. సందర్భంగా టిడిపి నాయకులు కూటమి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి కరపత్రాలు ద్వారా ప్రజలకు ఇంటింటికి తిరిగి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్నమాలకొండయ్య, క్లస్టర్ ఇంచార్జ్ కోనంగి వెంకట కొండయ్య యూనిట్ ఇంచార్జ్లు కామ నబోయిన వెంకటస్వామి, చావ చంద్ర శేఖర్, బూ త్ కన్వీనర్లు కలిశెట్టి సత్యం, గడ్డం సుబ్బారెడ్డి, సయ్యద్ రహిమాన్ కామనబోయిన సూర్య ప్రకాష్, అన్నేబోయిన గురువీర కిషోర్,చెర్లోపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కేతనబోయిన తిరుపతయ్య,తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవసాయ రంగాల్లో విశేష సేవలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఎనిమిది దశాబ్దాలుగా విద్యా, వ్యవసాయ రంగంలోనూ విశేష సేవలు అందిస్తున్న బాపట్ల వ్యవసాయ కళాశాల ఆదర్శనీయమైన పాత్రను నిర్వహిస్తుందని నకాసా క్రాప్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జాగర్లమూడి చంద్రశేఖర్ అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాల 80వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా అగ్రి దీక్ష హాలులో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బాపట్ల వ్యవసాయ కళాశాల ఉభయ రాష్ట్రాలలో అనేక ఇతర వ్యవసాయ కళాశాలల ఆవిర్భావానికి స్ఫూర్తిదాయకమైందన్నారు. ఇక్కడ వ్యవసాయ విద్యార్థులకు బోధనా సిబ్బంది నేర్పించే నైపుణ్యాల ప్రభావమే ఇందుకు దోహద పడిందన్నారు.పట్టభద్రులైన అనంతరం కేవలం ఉద్యోగ సమపార్జనే దృష్టిగా భావించకుండా పలు వ్యవసాయ పరిశ్రమలను స్థాపించే దిశగా పట్టభద్రులు కృషి చేయాలని తద్వారా వ్యవసాయ ఉద్యోగతను కల్పించేందుకు సరికొత్త వ్యవసాయ సాంకేతిక ఆవిష్కరణలను సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి మాట్లాడుతూ ప్రపంచ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు బాపట్ల వ్యవసాయ కళాశాల లోనే బీజం పడిందని, దేశ దేశాలలో తమ వ్యవసాయ సాంకేతిక ప్రతిభను చాటి ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రజ్ఞులుగా ఇక్కడి విద్యార్థులు నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెనెటిక్స్ ప్లాంట్ బ్రీడింగ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.తుషారకు ఉత్తమ పరిశోధన పత్రాన్ని సమర్పించినందుకు బంగారు పతకాన్ని బహూకరించారు. డాక్టర్ బాలినేని వెంకటేశ్వర్లు, బాలినేని స్వరూప రాణి వెండి పతకాన్ని డి. మంజుష కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ అసోసియేట్ డీన్లను ఘనంగా సత్కరించా రు. విశ్వవిద్యాలయ అధికారులు, పూర్వ విద్యార్థులు, పీ.హెచ్.డి పీజీ విద్యార్థులు, బోధన బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ కమిషనర్‌కు సీపీఐ నేతల సన్మానం

విశాలాంధ్ర - దాచేపల్లి : నగర పంచాయతీ కమిషనర్‌గా వెంకటేశ్వర్లు వచ్చిన విషయం విధితమే. ఈ సందర్భంగా సీపీఐ దాచేపల్లి మండల శాఖ నాయకులు బుధవారం ఆయ నను మర్యాద పూర్వకంగా కలిసి అభినందించి ఘనంగా సన్మానించారు. నగర పంచా యతీ పరిధిలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరారు. వారిలో పార్టీ సీనియర్ నాయకులు బుర్రి కృష్ణారెడ్డి, తెలకాకుల సత్యనారాయణ, సీపీఐ మండల శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు, సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

పీఏసీఎస్ చైర్‌పర్సన్‌గా తంగెళ్ళ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-దాచేపల్లి : దాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) చైర్ పర్సన్‌గా తంగెళ్ళ శ్రీనివాసరావును ప్రభుత్వం తాజా గా నియమించినట్లు సంఘ సీఈఓ కాశీవరపు సాంబ శివరావు తెలిపారు. అదేవిధంగా పర్సన్లుగా(సభ్యులు) నడికూడి, కేసానపల్లికి చెందిన గోళ్ళ నారాయణ, షేక్ జానయ్యను నియమించినట్లు చెప్పారు. జిల్లా సహకార బ్యాంకు దాచేపల్లి బ్రాంచి పరిధిలో ఉన్న ఈ సొసైటీ కింద 3,600 మంది రైతులు సభ్యత్వం కలిగి ఉన్నారు. ఏటా దాదాపు రూ.40 కోట్ల వ్యాపార లావా దేవీలు జరుగుతున్నాయి. తెలుగుదేశం పార్టీకి చెందిన ఈ ముగ్గురు సీనియర్ నేతలు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీ నివాసరావుకు విధేయులుగా ఉన్నారు. వారిలో తంగెళ్ళ శ్రీనివాసరావు తెలుగు దేశం ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్నారు. దాచేపల్లి పూర్వ పంచాయతీ సర్పంచ్‌గా చేశారు. ఫ్రెండ్స్ ట్రూ సర్వీసు ఫౌండేషన్ ద్వారా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారు. దుర్గాదేవీ ఉత్సవ కమిటీ ద్వారా ఏటా భక్తి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శిగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. తంగెళ్ళకు తాజాగా ఈ సొసైటీ అధ్యక్ష పదవి వరించింది. అదేవిధంగా పార్టీ సీనియర్ నాయకుడైన గోళ్ళ నారాయణ నడికూడి పూర్వ సొసైటీ అధ్యక్షునిగా చేశారు. మిర్చి వ్యాపారి అయిన షేక్ జానయ్య పార్టీ మైనార్టీ విభాగం సీనియర్ నాయకుడు. పదవులు వరించిన ఈ ముగ్గురు నేతలు గురజాల ఎమ్మెల్యే శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాలకు నాణ్యమైన విద్యుత్

విశాలాంధ్ర - కారంపూడి : మండలంలోని గ్రామాలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు మిరియాల విద్యుత్ ఉపకేంద్రంలో లైన్‌బ్రేకర్‌ను ఏర్పాటు చేశామని ఏఈ వీరాంజనే యులు తెలిపారు. బుధవారం మాచర్ల ఈఈ సింగయ్య ఆదేశాల మేరకు కోటి రూపాయల నిధులతో లైన్‌బ్రేకర్‌ను చార్జింగ్ చేశా మన్నారు. ఈ లైన్‌బ్రేకర్ వలన మిరియాల, లక్ష్మీపురం, దిప్పివర్ల గ్రామాలకు నిరంతరం 3 ఫేస్ కరెంటు అందించవచ్చన్నారు. అదేవిధంగా వ్యవసాయానికి పగలు 9 గంటలు 3 ఫేస్ విద్యుత్‌ను పంపిణీ చేయవచ్చన్నారు.

పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రైతులు సాగు చేసిన ప్రతి పంటను నమోదు చేసుకోవాలని యర్రగొండపాలెం వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటరమణ తెలిపారు. యర్రగొండపాలెం మండలంలోని గంజివారిపల్లి, వెంకటాద్రిపాలెం గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న పత్తి, మొక్కజొన్న ,అరటి పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి, అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ పంట నమోదు నందు పంట సాగు చేస్తున్న ప్రతి ఒక్క రైతు తప్పక నమోదు చేయించుకోవాలని ఈ పంట ప్రభుత్వ పథకాలు పొందడానికి కంది, మొక్కజొన్న, పత్తి పంటలలో యాజమాన్య పద్ధతులు, పురుగుమందుల పిచికారి సమయంలో మాస్క్, గ్లౌజులు, యాప్రాన్ మొదలగు ముఖ్యమైన జాగ్రత్తల గురించి తెలియజేశారు. అలాగే ఖరీఫ్ 2025 క్రాప్ ఇన్సూరెన్స్ విధి విధానాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.నీరజ, ఏఇఒ డి. ధనేశ్వర్ నాయక్, ఆర్ఎస్కే సిబ్బంది మీ రావాలి, వెంకటేశ్వర్ నాయక్, రెడ్డి నాయక్, శ్రీలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయని ప్రభుత్వం

విశాలాంధ్ర-కురిచేడు : ఈ నెల 18వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు దర్శి నియోజకవర్గస్థాయి 5 మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం దర్శిలో పొదిలి రోడ్డు గల బివిఎస్ ఆర్ నిలయంలో నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు ఎన్నాబత్తుల వెంకటసుబ్బయ్య బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. వైయస్సార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంవత్సర పాలనలో ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకపోవడంతో ప్రజలు విద్యార్థులు మహిళలు రైతులు నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని అందుకు అనుగుణంగా చంద్రబాబు మేనిఫెస్టో గుర్తుకు తెస్తూ బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్తు చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి రాష్ట్ర మహిళా నాయకురాలు ఆరే శ్యామల వస్తున్నట్లు తెలియజేశారు. మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు వైసీపీ మండల కమిటీ సభ్యులు అనుబంధ విభాగాల నాయకులు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ స్థాయి నాయకులు విరివిగా పాల్గొనాలని కోరారు.

ద్విచక్ర వాహనదారులకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు లో ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లను పెద్దగా సౌండ్ వచ్చే విధంగా మార్చి వాటి ద్వారా ప్రజలకు అసౌకర్యం మరియు ఇబ్బంది కలిగిస్తున్న ద్విచక్రవాహనదారులకి పట్టుకొని వాళ్ల చేత ఆ సైలెన్సర్లను తీపించి వారందరికీ కౌన్సెలింగ్ నిర్వహించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవటమైనది ఈ విధంగా సైలెన్సర్లను గనుక మారిస్తే ద్విచక్ర వాహ నాలను స్వాధీనం చేసుకుంటామని మరియు వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్‌ఫోన్‌ను ఉపయో గించవద్దు. ట్రాఫిక్ నియమాలను పా టించండి.ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎస్.ఐ నాగమల్లేశ్వరరావు తెలిపారు.

సజావుగా ఏపీపీఎస్సీ పరీక్షలు

విశాలాంధ్ర-ఒంగోలు : వివిధ లెక్చరర్ పోస్టులను భర్తీ చేసేందుకు ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలో పటిష్ట భద్రత మధ్య పరీక్షలు జరుగుతున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు తెలిపారు. ఈనెల 15 నుంచి 23వ తేదీ వరకూ ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా జిల్లావ్యాప్తంగా ఆరు సెంటర్లలో ఆన్లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా రెండో రోజైన బుధవారం రెండు సెంటర్లలో పరీక్షలు జరిగాయి. ఒంగోలు నగరం మామిడిపాలెంలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా కాలేజీలో ఉదయం పరీక్షకు 170కు గాను 68 మంది, మధ్యాహ్నం పరీక్షకు 135 కి గాను 62 మంది హాజరయ్యారని తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాన్ని డీఆర్వో సందర్శించారు. అదేవిధంగా ఒంగోలు నగరంలోని బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటరులో కూడా ఉదయం పూట పరీక్షలు జరిగాయి. ఇక్కడ 97కు గాను 41 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.

సత్వర న్యాయం కోసం మధ్యవర్తిత్వ కమిటీలు

విశాలాంధ్ర - చిలకలూరిపేట : రాజీ మార్గమే...రాజ మార్గమని ఏళ్ల తరబడి పెండింగులో ఉన్న కేసు లుకు లోక్ అదాలత్‌తోనే సత్వరమే పరిష్కారం లభిస్తుందని న్యాయ మూర్తి నరేంద్ర రెడ్డి అన్నారు. చిలక లూరిపేట మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని జూని యర్ సివిల్ జడ్జి కోర్టు నుంచి నరసరావుపేట సెంటర్ వరకు ర్యాలీ కొన సాగింది. ర్యాలీలో పాల్గొన్న న్యాయమూర్తి, మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ మధ్యవర్తిత్వం అనేది ఒక శక్తివంతమైన వివాద పరిష్కార ప్రక్రియ. తక్కువ ఖర్చుతో వివాదాలను పరిష్కరించడానికి ఒక గొప్ప మార్గమని తెలిపారు.

అట్టహాసంగా రమేష్ ప్రమాణ స్వీకారం

- సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం
- కొలువుదీరిన నూతన పాలకవర్గం సభ్యులు
- మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు హాజరు
- ఫ్లెక్సీలతో పసుపుమయంగా పుట్టావారిపాలెం జంక్షన్ కూడళ్లుకూటమి
- నేతలతో కిక్కిరిసిన సభా ప్రాంగణం

విశాలాంధ్ర - సంతమాగులూరు : వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ, సంతమాగులూరు నూతన పాలకవర్గం బుధవారం అట్టహాసంగా కొలువు దీరింది. తొలుత మార్కెట్ యార్డులో ప్రమాణ స్వీకారానికి సభా వేదిక ఏర్పాట్లు చేశారు. ముఖ్య అతిథులుగా వ్యవసాయ, విద్యుత్ శాఖల మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ విప్, వినుకొండ, నరసరావు పేట ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, డాక్టర్ చదలవాడ అరవిందబాబు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు హాజరయ్యారు. పుట్టావారి పాలెం జంక్షన్ కూడలిలో మండల కూటమి నేతలు, తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో జెండాలు చేతబూని ట్రాక్టర్లు, బైకులతో భారీ ఎత్తున ర్యాలీ చేపట్టారు. అదేవిధంగా ఛైర్మన్ తేలప్రోలు రమేష్ అశ్వంపై కూర్చొని సవారీ చేస్తూ, పసుపు సైనికుల్లో నూతనోత్సాహం నింపారు. ఈసందర్భంగా మంత్రులు అచ్చెన్నాయుడు, రవికుమార్‌లతో కలిసి మాజీమంత్రి దివంగత గొట్టిపాటి హనుమంతరావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే మండలంలోని కూటమి, టీడీపీ నేతల ఆధ్వర్యంలో మంత్రులు, ఏఎంసీ ఛైర్మన్ రమేష్‌లను గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అందరూ సభా వేదిక వద్దకు చేరుకోవడంతో ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. ముందుగా వ్యవసాయ మార్కెట్ శాఖ అధికారులు నూతన పాలకవర్గం ఛైర్మన్ తేలప్రోలు రమేష్‌తో అధికారికంగా ప్రమాణం చేయించారు. అధ్యక్షా.. రమేష్ అనే నేను అనగానే సభా ప్రాంగణం ఈలలు, కరతాళ ధ్వనులతో దద్దరిల్లింది. తదుపరి వైస్ ఛైర్మన్ దేవినేని నరేంద్ర, సభ్యులతోనూ చేయించారు. వేదికపై కూర్చున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, అతిథుల నుంచి శు భాకాంక్షలు వెల్లువెత్తాయి. మండల టీడీపీ నాయకులు చేవూరి వాసురెడ్డి అధ్యక్షత వహించి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు చింతా రామారావు ప్రసంగంతో సభ ప్రారంభమైంది.

- బాధ్యతతో పనిచేయాలని సూచన..

బాధ్యతాయుతంగా పనిచేసి సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ యార్డు అభ్యున్నతికి కృషి చేయాలని నూతన కమిటీకి మంత్రి రవికుమార్ సూ చించారు. కూటమి ప్రభుత్వం అన్నదాతలకు బాసటగా నిలవాలని వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తోందని చెప్పారు. రాబోయే ఖరీఫ్ సీజన్లో సాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా మేజర్, మైనర్ కాలువల మరమ్మతులకు రూ.3కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే పనులు ముమ్మ రంగా సాగుతున్నాయని చెప్పారు. రూ.275కోట్లతో పొగాకు కొనుగోలు చేపట్టా రన్నారు. అలాగే కొబ్బరి, మామిడి పంట దిగుబడులకు సైతం ప్రభుత్వమే కొనేందుకు ముందుకు వచ్చిందన్నారు. తాజాగా కొలువుదీరిన సంతమా గులూరు ఏఎంసీలో ఆఫీసు, వెజిటబుల్ మార్కెట్ ఏర్పాటు చేయడం వల్ల రైతులకు వనగూరే ప్రయోజనాలను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు వివరించారు.

- ఆఫీసు, కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు కృషి...

సంతమాగులూరు కేంద్రంగా నూతనంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీకి ప్రత్యేక కార్యాలయం, రైతులకు కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. అలాగే బర్లీ పొగాకు వేయడం వల్ల ఎదురవుతున్న ప్రతికూల ప్రభావాలను దృష్టిలో పెట్టుకొని సాగు చేయవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. గతేడాది బర్లీ. పొగాకు 80వేల మిలియన్ కిలోలను ప్రభుత్వం రైతుల నుంచి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసినట్టు వివరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల కూటమి నాయకులు అట్లా చిన్న వెంకటరెడ్డి, పెద్ద వెంకటరెడ్డి, దూపాటి ఏసోబు, సన్నెబోయిన ఏడుకొండలు, గురుయాదవ్, దుద్దేల గాల ెయ్య, నక్కా వెంకటేశ్వర్లు, ఆలూరి శ్రీనివాసరావు, చింతా శ్రీధర్, పసుపులేటి కోటేశ్వరరావు, వల్లెం నాసరయ్య, మక్కెన జగదీశ్, మోతాదు బాషా, మీరసా, హఫీజ్, లాల్ బుడే, తాత్కాలితం దేశింగరాజు, నక్కా సాంబయ్య, చల్లా వెంకటకృష్ణ, నారదాసు హరిబాబు, దక్కా హనుమంతరావు, కోయ నరసింహారావు, జాస్తి నాగేశ్వరరావు, ముత్యాల శ్రీనివాసరావు, రాము, వయ్యకంటి మస్తాన్ వలి, కంచేటి మురళి, జిర్రా విజయబాబు, గమిడి కోటేశ్వరరావు, మెడికల్ శ్రీను, కొనికి గోవిందమ్మ, నాగబోతు సుజాత, అధికారులు, పెద్ద ఎత్తున కూటమి కార్యకర్తలు, మహిళలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందిని కోల్పోవడం తీరని లోటు

- ఎస్పీ తుషార్‌డూడి

విశాలాంధ్ర - బాపట్ల : అంకితభావంతో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని కోల్పోవడం తీరని లోటని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పేర్కొ న్నారు. బాపట్ల జిల్లా ఆర్మ్ రిజర్వ్ విభాగంలో ఎస్ఐగా విధులు నిర్వ హించిన ఏమ్. సంపూర్ణరావు ఇటీవల ఈపురుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందా రు. ఈ సంఘటనకు సంబంధించి ఆయన కుటుంబానికి ప్రమాద ఇన్సూరెన్స్ కింద మంజూరైన రూ. 42 లక్షల బీమా చెక్కును జిల్లా ఎస్పీ మృతుని సతీమణి శ్రీమతి మార్తమ్మకి బుధవారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సంపూర్ణ రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన కుమారుడు పృథ్వీరాజ్, కుమార్తె మౌనిక చదువుల గురించి ఆరా తీశారు. పోలీస్ శాఖ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. కారుణ్య నియామక ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఇతర ప్రభుత్వ, పోలీస్ శాఖ నుండి మంజూరయ్యే ఇతర బెనిఫిట్లు వీలైనంత త్వరగా అందేలా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ విజయసారది, వేల్ఫేర్ ఆర్ఐ మౌలుద్దీన్, ఎం.టి ఆర్ఐ శ్రీకాంత్, మృతుని సోదరుడు ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు

జాతీయ అవార్డు చీరాల చేనేతలకు అంకితం

కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : "ఒక జిల్లా-ఒక ఉత్పత్తి" పేరుతో కుప్పడం పట్టు చీరలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జాతీయ స్థాయి అవార్డును చీరల చేనేతలకు అంకితం చేస్తున్నానని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రకటించారు. కుప్పడం పట్టు చీరలకు కేంద్రం ఇచ్చిన జాతీయస్థాయి అవార్డును అందుకుని బాపట్లకు చేరిన జిల్లా కలెక్టర్ వెంకట మురళి వివిధ శాఖల జిల్లా అధికారులు మర్యాద పూర్వ కంగా బుధవారం కలిసి సన్మా నించారు. శాలువలు కప్పి, పుష్పగు చ్ఛాలతో అభినందనలు తెలిపారు. శతాబ్దాలుగా చేనేతల కృషి ఫలితమే కుప్పడం పట్టు చీరలకు జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని కలెక్టర్ తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వారు పడుతున్న కష్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయన్నారు. చీరాల కుప్పడం పట్టు చీరలు ఎప్పట నుంచో ప్రాచుర్యం పొందాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో వెలుగులోకి వచ్చిందన్నారు. చీరాల కుప్పడం పట్టు చీరలకు ఢిల్లీలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఒక జిల్లా-ఒక ఉత్పత్తి పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జాతీయ స్థాయి అవార్డు, గౌరవం చేనేతలకే చెందుతుందన్నారు. కుప్పడం పట్టు చీరలను ఆన్ లైన్ వ్యాపార వేదికకు అనుసంధానం చేయాలన్నారు. సూర్యలంక బీచ్, వాడరేవు బీచ్ వద్ద, చీరాల పట్టణం, బాపట్ల పట్టణంలోని ప్రధాన కూడలిలో కుప్పడం పట్టు చీరల ప్రదర్శన, అమ్మకాలు జరపా లన్నారు. పొదుపు సంఘాల ద్వారా సంబంధిత నాలుగు ప్రాంతాలలో దుకాణాలు ఏర్పాటుచేసి, వ్యాపారా లు జరిగేలా చర్యలు తీసుకోవా లన్నారు. దేశమంతా ప్రాచుర్యం పొందిన కుప్పడం పట్టు చీరల ఉత్పత్తి విస్తృతం కావాలని, చేనేత కుటుంబాల్లోని నిరుద్యోగులు ఆసక్తి గా చేనేత వృత్తిలోకి అడుగులు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంచి ధరలు రావాలి, చేనేత వృత్తి లాభదాయకంగా మారాలి, చేనేతలకు మరింత ప్రయోజనం కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డి ఆర్ డి ఏ పీడీ శ్రీనివాసరావు, సిపిఓ షాలెంరాజు, డిపిఓ ప్రభాకర్ రావు, డ్వామా పిడి విజయలక్ష్మి, బాపట్ల, రేపల్లె ఆర్డీవోలు పి.గ్లోరియా, రామలక్ష్మి, డి ఎల్ డి ఓ విజయలక్ష్మి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ

విశాలాంధ్ర-వెలిగండ్ల : రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించాలని ఒంగోలు డి ఆర్ సి వ్యవసాయ వ్యవసాయ అధికారులు శైలజ అన్నారు. బుధవారం మండలంలోని రామగోపాలపురం, ఇమ్మడి చెరువు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025 పథకంలో భాగంగా మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని డిఆర్ సి ఒంగోలు వారు కోఆర్డినేటర్ రజనీకుమారి ఆధ్వ ర్యంలో నిర్వహించడం జరిగింది. డిఆర్‌సి కోఆర్డినేటర్ రజని కుమారి నేతృత్వంలో కంది మిని కిట్ ప్యాకెట్స్ రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల మండల వ్యవసాయ అధికారిణి తమ్మినేని శిల్ప, వెటర్నరీ సిబ్బంది దేవి రెడ్డి రామిరెడ్డి రైతులు పాల్గొన్నారు.